నట్లుగా చావునకు లోనైన మీ శరీర మందు పాపమును ఏలనియ్యకుడి” యని అపో.పౌలు చెప్పాడు (రోమా 6:12). మరల శరీరకార్యములు చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని అతడు చెప్పాడు. అవేవనగా, “జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు మత్తతలు, అల్లరితో కూడిన ఆట పాటలు మొదలైనవి'' (గలతీ 5: 20,21).మానవుని ఆత్మ పాపము చేయును. ఆ పాపము శరీరముతో చేయును. అందువలనే, ''మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసు రాకడయందు నిందా రహితముగాను సంపూర్ణముగాను ఉండు నట్లు కాపాడబడును గాక” యని పౌలు ప్రార్థించాడు (1థెస్స 5:23).

కొందరు పొగత్రాగుచు, వారి దేహములను దేవునికి పవిత్రమైన ఆలయముగా యుంచు చున్నామని తలస్తారు. అయితే ''పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనాలని'' మనకు చెప్పబడి యున్నది (రోమా 12: 1). క్రైస్తవులైన వారు పొగత్రాగుచు, మద్యపానము వగయిరా చేయుచు తమ శరీరములను పవిత్రముగా ఎట్లుంచు కొనగలరో నేనెరుగను. పొగ త్రాగుట వలన శరీరానికి ఎంత హాని కలుగునో ఏ వైద్యుని అడిగినా చెప్పును. రోగియైన వానికి వైద్యుడవుసరమని యేసు చెప్పారు. సిగరెట్లు తయారు చేసే కంపెనీల వాళ్లే పొగత్రాగుట హానికరమని చెబుతారు. అట్లు ప్రకటి స్తారు. అయినా కోట్లాది ప్రజలు తమ డబ్బిచ్చి హాని కొనితెచ్చు కొనుచున్నారు.

క్రైస్తవులు తమ శరీరములను పవిత్రముగా ఉంచుకోవాలి. ఆత్మ నివసించు గృహమది. మన శరీరాలను పాడుచేసుకొంటే, దేవుడు మనలనే బాధ్యులుగా ఎంచును. అందువలన మన హృదయాలను, దేహములను ఎల్ల వేళలా పవిత్రంగా ఉంచుకోవాలి.

**- జాన్ హేరిస్**



# మనము చూడగలిగితే...

## ( If we could see)

“ఆయనను సిలువవేసినప్పుడు పగలు తొమ్మిది గంటలాయెను'' (మార్కు 15:25).

శుక్రవారం ఉదయం 9 గంటలకు యేసును సిలువవేసిరి. ఆ తతంగమంతా జరిగించుటకు పెద్ద సమయం పట్టదు. ఆ పని జరిగించిన వారు అందులో నిపుణులు. ఆ కార్యక్రమం అంతావారెరిగిన వారే. ఇంతకుముందు అనేకులను వారు సిలువ వేసి యుండిరి.

వారి పని అంతా అయిపోయి నప్పుడాసైనికులు కుట్లు లేని ఒక అంగీకొరకు చీటీలు వేసికొనుచు కాలము గడుపుచుండిరి. అంతకు మించి సిలువవేయబడిన వ్యక్తి చనిపోయే వరకు అక్కడ కూర్చొని కని పెట్టుటయే వారి పని.

అదే సమయంలో ఒక గొప్ప సంగతి జరుగుచుయున్నది. గాని గొల్గొతాలో యున్న వారికి మాత్రము ఏమీ తెలియదు.

రోమీయుల విషయంలో యిది సత్యము. ప్రపంచాన్ని మార్చే ఈ సంఘటనలో వారు పోషించుచున్న పాత్ర విషయమై వారికి యేమీ ఎరుకలేదు. దేవుడే మానవుడని వారు ఊహించుకోలేదు, ఆయన నిస్వార్థము గా ప్రవర్తించడం వారికస్సలు తెలియదు. మెస్సీయను గూర్చి వారి కొక అభిప్రాయమున్నది. వారికి రక్షకుడవుసరమని వారికి తెలుసు. గాని వారు చేసింది తెలియక చేసారు. గనుక యేసు వారి కొరకు ప్రార్థించారు.

యూదులు గజిబిజికాకూడదు గాని వారు కూడ రోమీయులవలె సందిగ్ధంలో పడ్డారు. లేఖనములు వారి యొద్దఉన్నా, అనేక ప్రవచనములను వారెరిగియున్నా, మెస్సీయను గూర్చి వారికున్న అభిప్రాయములు చిందర వందరమయ్యాయి. దేవుడే మానవుడవుతాడని వారు ఊహించుకో లేకపోయారు. ఆయన బాధనొందు సేవకుడని తలంచలేకపోయారు. వారు

మెస్సీయను కనుగొనినను ఆయన యేసువలె యుండడు. గనుక వారు చేసినది తెలియకచేసారు. యేసు వారి కొరకు ప్రార్థించారు.

ఆశ్చర్యం! ఆయనను సిలువ వేయుచున్న వారిని గూర్చి యేసు ప్రార్థించారు. ఆయన చనిపోతే వారికేమీ? వారివని వారు చేసుకొంటూ పోయారు. యేసు ప్రార్థించారు, వారు చీట్లు వేసు కొన్నారు.

సిగ్గుచేటు! అది అచ్చం మనలాగే యున్నది. అత్యంత విలువైన వాటిని చూచుటకు సృష్టింపబడి యుండగా పనికిమాలిన సంగతులను మనం తరచు దృష్టించుచు యుంటాము. దేవుని యొక్క నిత్య ఆశీర్వాదములను స్వతంత్రించు కొనుటకు చేయబడగా, ఈలోక తాత్కాలిక సంగతులను వెంటాడుచు యుంటాము. దేవుని వలెయుండుటకు ఆయనచే సృష్టింపబడగా, పనికిమాలిన వ్యాపారములలో కాలాన్ని వెళ్లబుచ్చుచు యుంటాము. అత్యంత స్వల్పపనులలో మిళితమైపోయి, మనచుట్టూ జరుగుచున్న దేవుని క్రియలను గుర్తించ కున్నాము.

ఈలోకంలో మున్నెన్నడు జీవించని గొప్ప మనుష్యునికి కొన్ని అడుగుల దూరములోనే ఈ సైనికులున్నారు. గాని వారి ధ్యాస అంతా ఆయన అంగీపైనే యున్నది. ఈలోకం రక్షింపబడుచు యుండగా వారు తమ నాణెములతో జూదమాడు చున్నారు.

వారాయనను చంపినంత మాత్రాన సరిపోలేదు. నిజానికి వారాయనను చూడనేలేదు.

వారికంటే మనకు బాగా తెలిసినా, అదే పొరబాటు మనం చేయడం చాలా సుళువే. పనుల తొందర, లక్ష్యము లేకపోవడం, ఒడిదుడుకులు, స్వార్థ కాంక్షలు మొదలగునవి ఆయన నుండి మనలను దూరంచేస్తాయి. మనం ఆయనను చూచునట్లు యేసు ఈలోకానికి వచ్చారు. మనం ఆయనను చూడగలిగితే...!

**- మైక్ ఐర్లండ్**



# పాత నిబంధన నేల చదువ వలెను ?

## ( Why Study the old Testament ?)

అపో.పౌలు విశ్వాసమును బట్టి తన కుమారుడని యెంచిన యౌవన సువార్తికుడగు తిమోతికి ఈలాగున వ్రాసాడు. ‘‘దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను సత్యవాక్యమును సరిగా ఉపదేశించు వానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్త పడుము’’ (2తిమో 2:15). ఇదే హెచ్చరికను ఈనాడు మనం కూడా వినాలి. దేవుని వలన మెప్పు పొందేలాగ మనం మెలగాలి. అట్లు చేస్తే దేవుని యెదుట యోగ్యునిగాను మన పనిలో సిగ్గుపడ నక్కరలేనివాని గాను మనం తయారగుదుము. అయితే మనం దేవుని సంతోషపరచాలంటే యేమి చేయాలో, ఆయన మననుండి యేమి కోరుచున్నారో తెలిసికోవాలంటే మనం ఆయన వాక్యాన్ని దీర్ఘంగా చదువుచూ ధ్యానిస్తూ యుండాలి.

క్రైస్తవులవలె మనం క్రొత్త నిబంధన యొక్క ప్రాముఖ్యతను ఎరుగకుండా యుండలేము. తత్ఫలితంగా మన బైబిలు పఠనమంతా క్రొత్త నిబంధనమీదే ఆధారపడి యున్నట్లగుపడు చున్నది. విచారకరమైన సంగతి యేమంటే మనలో చాలమంది పాతనిబంధనను యెరుగకున్నారు. దానిలోని వ్యక్తులను గూర్చి చారిత్రక సంఘటనలను గూర్చి కొంత మట్టుకు మాత్రమే ఎరిగి యున్నాము.

క్రొత్త నిబంధన పఠనము యొక్క ప్రాముఖ్యత గొప్పదే. ఈ అంత్య దినాల్లో మనం కృపవలన కలిగిన నిబంధన క్రింద యున్నాము. యేసు క్రీస్తునందలి విశ్వాసము ద్వారా మనం రక్షణ పొందగల్గుచున్నాము గాని మోషే యుగంనాటి ధర్మశాస్త్ర పద్ధతుల ననుసరించి కాదు (ఎఫెసీ 2:1-11; యోహాను 1:17). మానవునికి దేవుని పరిపూర్ణమైన అంతిమ బయాల్పాటే